సూర్య
దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 31 డిసెంబర్ 2024 : పేజీలు 8

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబం ధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరిం చాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందే లా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరిం చారు. చక్రాయపేట మండలం గండికొవ్వూరు కు చెందిన దళిత మహిళ దండు శివ లక్ష్మీదేవి తన భర్తను 6-12-2024న బంధువులు హత్య చేసి చంపారని, తనకు ఎలాంటి జీవనా ధారం లేదని ఆర్థిక సహాయంతో న్యాయం చేయాలని కోరారు. అట్లూరు మండల కేంద్రానికి చెందిన ఎం. అబ్రహం అట్లూరు క్రాస్ రోడ్డులో దేవాలయ నిర్మాణానికి స్థలం ఇప్పించ వలసిందిగా అభ్యర్థించారు. కడప ఇందిరా నగర్ కు చెందిన కె. ఓబులేసు ప్రభుత్వం నుండి ఇంటి స్థలం మంజూరు చేసి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా భూమికి దారి వదలండి మహాప్రభో..!

### పొలానికి వెళ్లకుండా ముళ్ళకంచె వేస్తున్నారని రైతు ఆవేదన

### దొడియం సోలార్ యాజమాన్యంపై ఆర్డిఓకు ఫిర్యాదు



మైలవరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనీ దొడియం గ్రామ పొలిమేరలో 1-61-1 సర్వే నంబరులో తనకు 2.53 ఎకరాల సొంత పట్టా భూమి ఉందని, ఆ పొలానికి వెళ్లే దారిని సోలార్ యాజ మాన్యం ముళ్లకంచెతో మూసివేస్తున్నారని బూబుసాని పల్లెకు చెందిన రైతు గువ్వల లక్ష్మిరెడ్డి సోమవారం జమ్మలమడుగు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.తన తండ్రి, తాతల కాలం నుంచి ఆ పొలాన్ని తాము సాగు చేస్తున్నామని, ఇంతవరకు ఆ పొలాన్ని సోలార్ ప్రాజెక్టుకు విక్రయించ లేదని అయినప్పటికీ వారు ఆ పొలాన్ని కూడా తమ ప్రాజెక్టులో కలుపుకొని ప్రాజెక్టు చుట్టూ ముళ్లకంచె ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు తాను సోలార్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ వారు ఏమాత్రం స్పందించడం లేదని,పొలానికి వెళ్లే దారిని మూసేస్తున్నారని ఆయన ఆరోపించారు. పొలం కొనుగోలు చేయకుండా పోలానికి వెళ్లే దారిని ఎలా మూసే స్తారంటూ ఆయన సోలార్ యాజ మాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పొలాన్ని కూడా కొనకుండానే సోలార్ యాజమాన్యం ఆక్రమించిం దని,దారిని మూసివేశారని మరోరైతు దారా రంగప్ప పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదును సావధానంగా విన్న ఆర్డీవో సాయిశ్రీ తాను విచారణ చేసి న్యాయం 6లో

### నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను

# ఆవిష్కరించిన జగన్ రాజు





రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న నేటి దిన పత్రిక సూర్య 2025 నూతన క్యాలెండర్ ను రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు అవిష్కరించారు. సోమవారం రాయచోటిలోని జగన్‌మోహన్‌రాజు నివాసంలో అన్నమయ్య జిల్లా బ్యూరో రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సూర్య క్యాలెండర్‌ను జగన్ రాజు అవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య రాయచోటి ప్రతినిధి రషీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పత్రికలు నిలుస్తాయని, ఈ క్రమంలో నేటి దిన పత్రిక సూర్య బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ పత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆయన అకాంక్షించారు. అంతే కాకుండా పత్రిక రంగంలో నూతన ఒరవడిని సృష్టించి ప్రజలకు మేలు చేయాలన్నారు. నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, అన్నమయ్య జిల్లా యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవిష్కరణ కార్యక్రమంలో సూర్య వీరబల్లి రిపోర్టర్ రాంప్రసాద్, సుండుపల్లె సూర్య రిపోర్టర్ సాంబ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పీలేరుకు సాగు, తాగునీరు అందించిన జలదాత

## డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పీలేరు మేజర్‌న్యూస్ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీలేరు నియోజకవర్గంలో మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా ఉన్నా రు. ఈ 15 సంవత్సరాల పాలనలో ఆయన పీలేరు నియో జక వర్గం లోని అన్ని మండలాలకు సాగునీరు తాగునీరు అందించారు. 10 సంవత్సరాలకు మునుపు నియోజకవర్గాల స్వరూపం మారక ముందు పీలేరు నియోజక వర్గంలోని పీలేరు రొంపిచర్ల చిన్నగొట్టిగల్లు, యర్రవారిపాలెం, సదుం సోమల మండలాల తోపాటు కె.వి పల్లి మండలంలో ఆరు పంచాయతీలు ఉండేవి స్వత హాగా పెద్దిరెడ్డి రైతు కుటుంబం నుండి వచ్చారు. రైతులను వ్యవసాయ పరంగా ఆదుకోవటానికి గట్టి చర్యలు చేపట్టారు. సదుం సోమల మార్గమధ్యంలోని సింహ గుండ్ల ప్రాజెక్టును నిర్మించారు. సోమల మండలంలోని ఉప్పరపల్లి వద్ద పెద్ద చెరువును మరమ్మతులు చేయించారు. సదుం మండలంలోని యర్రాతి వారి పల్లి వద్ద ఉన్న సీతమ్మచెరువు ఇదే మండలంలోని బాలం వారి పల్లి వద్ద గార్గేయ నదిపై ప్రాజెక్టు నిర్మించారు. ఏరావారిపాలెం మండలంలోని నల్ల సముద్రం చెరువు చిన్న గొట్టిగిల్లులోని పెద్ద చెరువుకు తలకోన ప్రాంతంలో వృధాగా పోతున్న నీటిని కాలువలు ద్వారా నీటిని ఈ రెండు చెరువులకు మళ్ళించారు. అప్పట్లో చిన్న గొట్టిగళ్ళు, ఎర్రవారి పాలెం మండలంరైతులు పెద్దిరెడ్డికు జల దాతగా అభివర్ణించారు. రొంపిచర్ల మండలంలోని గానుగచింత చెరువు రొంపిచర్లలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న చెరువు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న చెరువును మరమ్మత్తులు చేయించారు. పెద్ద గొట్టి గల్లు సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న చెరువులు మరమతు చేయించారు. పీలేరు మండలంలోని అగ్రహారం చింతల చెరువు, అయ్యప్పనేని చెరువులకు గార్గేయ నది నుండి కాలువల ద్వారా నీటిని సరఫరా చేయించారు. పట్టణంలో త్రాగునీటి సరఫరా నిమిత్తం కొత్తపల్లి చెరువును ఊట చెరువుగా మార్చి పట్టణంలోని పది ప్రాంతాలలో ఓవర్ ట్యాంకు లను నిర్మించి వీధులలో పైప్‌లైన్‌ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయించారు. ఈ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో త్రాగునీటి సరఫరాకై వందల బోర్లను వేయించి ఓవర్ ట్యాంకులను నిర్మించి ఎంపీపీ, సర్పంచ్‌లు ద్వారా త్రాగునీటి కుళాయిలు వేయించారు. పెద్దిరెడ్డి కృషి వల్ల ఈ నియోజకవర్గంలో 1,50,000 ఎకరాలలో రైతులు వారి పండించుకొనుచున్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో నియోజక వర్గాల స్వరూపం మారి వాయ ల్పాడు నియోజకవర్గం కను మరుగయింది. ఈ పది సంవత్సరాల కాలంలో నాయకులు రోడ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టారే కానీ, రైతుల సంక్షేమంపై, త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించలేదు.

# నేడు జనవరి నెల పెన్షన్ పంపిణీ

### ఎంపిడిఓ మహబూబ్ బీ పిలుపు



కలసపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి నెల పెన్షన్ మొదటి తారీకు కొత్త సంవత్సరం అయినందున ఈ నెల చివరి రోజున పెన్షన్ లబ్ధిదారులకు అందించే బాధ్యత అధికారులు చేపట్టాలని ఆదేశించినట్లు ఎంపీడీవో మహబూబ్ బీ సోమవారం పత్రికలతో మాట్లాడుతూ మండలంలోని 4798 పింఛన్లు 2,08,71,500 పింఛన్లకు సంబంధించిన అమౌంట్ అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి వెళ్లి పెంచన్ దారులందరికీ సక్రమంగా పంపిణీ చేసేందుకు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి లబ్ధిదారులకు సేవలు అందించాలని ఎంపీడీవో మహబూబ్ బీ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. పెన్షన్ పంపిణీలు ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బీ పేర్కొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపార సముదాయాలు జరుపుకోవాలి

### పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, మహిళ మాటు వద్ద ఉన్నటువంటి తోపుడు బండి వ్యాపారస్తులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళా మార్ట్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద తోపుడుబండ్ల వ్యాపారస్తుల వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని పురపాలక దృష్టికి రావడంతో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు, మాజీ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణలు స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి, తోపుడుబండ్ల యజమానులతో వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కలవకుండా రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు పెట్టకుండా వ్యాపార సముదాయాలు నిర్వహించుకోవాలని సూచనలు సలహాలు అందిస్తూ, మీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై ఎటువంటి చెత్త చెదారాలు పారవేయకుండా ఒక ట్రబ్బులో ఉంచుకుని మున్సిపాలిటీ వాహనాలకు అందించి స్వచ్ఛ మున్సిపాలిటీకి సహకరించాలని తోపుడుబండ్ల దుకాణ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యాస్ట్ సర్వేపై అభ్యంతరాలు ఉంటే తెలపండి

### ఎంపీడీవో రమణారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : 2025 వ సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం నిర్వహించిన క్యాస్ట్ సర్వేపై ఎస్సీ సామాజిక వర్గీయులు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఆయా సచివాలయాలలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు తెలుప వచ్చునని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కులాలకు సంబంధించిన జాబితాలను ఇప్పటికే ఆయా సచివాలయాల్లో ప్రదర్శించారని, అందుకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటిని మరల సరి చేస్తామన్నారు. కులముతో పాటు ఇతర వివరాలను కూడా ఒకసారి పరిశీలించుకోవాలని ఆయన తెలియజేశారు. సచివాలయ సిబ్బంది సైతం వీటిని గ్రామాల్లోని ఆయా వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసి విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను మంగళవారం సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# నూతన సంవత్సరం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన ఫాదర్ జయరాజ్

### విజేతగా బాలాయపల్లె క్రికెట్ టీం



కాశినాయన, మేజర్‌న్యూస్: కడప జిల్లా కాశినాయన మండలంలోని వరికుంట్ల గ్రామ ఆర్.సి.యం చర్చ్ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జయరాజు గారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సోమవారం యువతకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో బాలాయపల్లె వరికుంట్ల గ్రామాలకు చెందిన క్రికెట్ టీంలు పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరికుంట్ల ఆర్‌సిఎం చర్చి విచారణ గురువు ఫాదర్ జయరాజు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తితో ఆటపాటలతో నూతన సంవత్సరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకొనేందుకు ఈలాంటి సందర్భాలను బట్టి యువత క్రీడలను ఆస్వాదించి సమాజంలో మార్పు కోరుకుంటూ ఇతరులకు స్ఫూర్తిగా ఉండాలనీ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరికుంట్ల టీమ్ పై బాలాయపల్లె జట్టు విజయం సాధించి విజేతగా నిలిచినందున బాలాయపల్లె క్రికెట్ టీమ్ ను అభినందించారు. ఈ కార్య క్రమంలోబాలాయపల్లె ఉపదేశి వద్దిపోగు అశోక్, సీనియర్ జర్నలిస్ట్ వరికుంట్ల రాజశేఖర్ ,భాస్కర్, శ్రీను వరికుంట్ల యువత.తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకల్లో అక్రమాలు ఉండకూడదు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం వేడుకల్లో ఎలాంటి అక్రమాలు ఉండకూడదని, ఎవరైనా ఎలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి పది గంటల నుండి మరుసటి రోజు ఉదయం ఐదు గంటల వరకు అన్ని ప్రధాన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం షాపులు ప్రభుత్వం అనుమతించిన సమయం వరకే తెరచి ఉంచాలన్నారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసివేసినవాహనాలను, వాహనాల యజమానులను, ఆ వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేడుకల పేరుతో మహిళల పట్ల, ఇతర వాహనదారుల పట్ల అసభ్యకరంగా, అమర్యాదగా ప్రవర్తిస్తే కేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్ల పైన ట్రాఫిక్ జామ్ చేసి కేకులు కట్ చేయకూడదన్నారు. అలాగే రోడ్లపైన, రోడ్ల జంక్షన్ లలో గాని ఎలాంటి క్రాకర్స్ పేల్చకూడదన్నారు. నూతన సంవత్సరపు వేడుకల్లో ఎలాంటి అక్రమాలు ఉండకూడదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అక్రమాలకు పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిఐ దస్తగిరి వివరించారు.

# మినుములో సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

### కె.వి.కె సమన్వయకర్త డాక్టర్ ఏ వీరయ్య

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్, మినుములో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడును సాధించవచ్చు అని పేర్కొన్నారు కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఏ వీరయ్య, సోమవారం నాడు వల్లూరు మండలంలోని దిగువపల్లె గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ద్వారా అపరాల ఆదర్శ గ్రామం పథకంలో భాగంగా దిగు పల్లి గ్రామానికి చెందిన కె. వెంకట శివారెడ్డి పొలంలో క్షేత్ర దినోత్సవము నిర్వహించారు,ఈ సందర్భంగా కె.వి.కె సమన్వయకర్త డాక్టర్ ఎ .వీరయ్య మాట్లాడుతూ రైతులకు అపరాల ఆదర్శ గ్రామం పథకంలో భాగంగా దిగువపల్లె, అంబవరం మరియు నల్లపురెడ్డి పల్లె గ్రామాలలో మినుములో యల్.బి.జి. 904 మరియు వి.బి.యన్ %-% 08 రకాలను దాదాపు 375 ఎకరాలకు పంపిణీ చేయడం జరిగిందని, యల్.బి.జి. 904 అనే మినుము రకం పల్లాకు తెగులును తట్టుకొనే అన్ని కాలాలకు అనువైన పాలిష్ రకమని, పంట వేసిన 70-75 రోజులలో పంట చేతికి వస్తుందని ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని తెలిపారు.అలాగే వి.బి.యన్ %-% 08 అనునది తమిళనాడు నుండి విడుదల చేయబడిన సాదా రకమని, కాయల మీద నూగు ఉండి, పల్లాకు తెగులును పూర్తిగా తట్టుకొనే రకమని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ సంవత్సరం మినుము పంట దిగుబడులు అంత ఆశాజనకంగాలేవని కానీ సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. దానికోసం విత్తనశుద్ధి తప్పక చేయవలెనని తద్వారా మినుములో తొలి దశలో వచ్చే ఎండు తెగులు, రసం పీల్చే పురుగుల నుండి మొక్కలను కాపాడవచ్చని తెలిపారు, అలాగే వైరస్ తెగుళ్ళ నుండి పంటను రక్షించు కోవడానికి 4 సాళ్ల లో జొన్న, సజ్జ పంటలతో రక్షణ పంటలను అలాగే తెల్ల దోమ, తామర పురుగులు నివారణకు ఎకరాకు 20 చొప్పున పసుపు రంగు, మరియు నీలిరంగు జిగురు అట్టలను వాడుకోవాలని రసాయన పురుగుమందులను విచక్షణారహితంగా వాడకుండా ఆర్థిక సహన పరిమితిని అనుసరించి వాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ టి .మహేష్ బాబు,యువ నిపుణులు గిరీష్ కుమార్,దిగువపల్లె, అంబవరం మరియు నల్లపురెడ్డి పల్లె గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిన విద్యాశాఖ అధికారి పై చర్యలు చేపట్టాలి

### సిపిఐ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రధానంగా కాపాడాల్సిన బాధ్యతగా నడవాల్సిన విద్యాశాఖ అధికారి రాజ్యాంగ ఇచ్చిన హక్కులను విస్మరించడం సరైన పద్ధతి కాదని వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఉన్నత స్థాయి అధికారులు కోరారు.స్థానిక ఆర్డీవో కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించినటువంటి సమాచార హక్కు చట్టాన్ని స్థానిక విద్యాశాఖ అధికారి తుంగలో తొక్కి పెట్టినటువంటి సమాచారాన్ని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని వారన్నారు.ఆయన కార్యాలయానికి రాకపోవడం వల్ల అక్కడ ఉన్నటువంటి సిబ్బందిదే ఆడింది ఆట పడింది పాటగా వ్యవహరిస్తున్నారని గతంలో అనేక సందర్భాలలో సమాచార చట్టం ప్రకారం అడగగా సరైన సమాచారం ఇచ్చేవారు కాదన్నారు.సమాజంలో గౌరవప్రదమైనటువంటి డిపార్ట్మెంట్ ఉన్నటువంటి వ్యక్తులే రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ఉంటే మరి ఇతర శాఖలో ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని వారన్నారు వెంటనే జమ్మలమడుగు మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు చేపట్టాలని వారు ఉన్నత స్థాయి అధికారులు కోరారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంప్రసాద్, సునీల్, లక్ష్మీనారాయణ,నాగేంద్ర నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్‌కు పరామర్శ

**మాజీ ఎమ్మెల్యే కొరముట్ల**



ఓబులవారిపల్లి సూర్య ప్రతినిధి: కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వేలూరు సిఎంసి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సోషల్ మీడియా కన్వీనర్ పంటా హరినాథ్ని సోమవారం హాస్పిటల్ నందు పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన వైఎస్ఆర్సిపి ఆ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ద్వజ రెడ్డి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి లింగం లక్ష్మీకర్ నగరిపాడు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కోల్పోయిన కూలీలు

**జీవో నెంబర్ 296 అమలు చేయాలి**

**సిగమాల రామచంద్రారెడ్డి**



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ ప్రతినిధి: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇల్లులు భూములు కోల్పోయిన వారికి జీవో 296 ప్రకారం ముగ్గురాయి ముడక నిజాన్ని పౌడర్ రూపంలో మార్చి ఎగుమతి చేసుకునేందుకు స్థానికులకు 40% ఇతరులకి 60 శాతం ముగ్గురాయిని అందించడం జరిగేదని దురదృష్టవశాత్తు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మిల్లుల యాజమాన్యాన్ని అందులో పని చేస్తున్న 40 వేల మంది కూలీల జీవ నోపాధిని ప్రశ్నార్ధకంగా మార్చిందని సింగనమల రామచంద్రారెడ్డి మీడియా వేదికగా మిల్లులో యాజమాన్యం కాదని వివరించారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మిల్లుల యాజమాన్యం స్థితిగతులపై చొరవ చూపి మిల్లులకు 40 శాతం క్రషించే చేసుకునే విధంగా మిల్లర్లను ఉపాధి కూలీలను ఆదుకోవాలని అన్నారు

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు స్టాలు



ఓబులారిపల్లి మండలం మండల అధికారి అగ్రికల్చర్ ఆఫీసర్ బి మల్లికా ఆధ్వరంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు స్టాలు ఎంఆర్ఓ ఆఫీస్ ఎండిఓ ఆఫీస్ అమ్మకం జరిగినది. ఓబులవారిపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూమి పాటి చెన్నారాయుడు టిడిపి నాయకుడు కేకే రాయుడు ఓబులవారిపల్లి టిడిపి నాయకుడు వాసుదేవరెడ్డివి ప్రకృతి వ్యవసాయ స్టాల్ ని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది పుల్లంపేట సిఆర్పి మస్తాను హాజరడం జరిగినది ఇక్కడ టమోటా కాకర మిరప కారంపొడి ధనియాలపొడి మెంతులు పసుపు ఉద్దిపప్పు మామిడి కాయలు అమ్మడం జరిగినది ప్రకృతి వ్యవసాయం చేసే ఉత్పత్తులు ప్రతి సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర అమ్మబడును ప్రకృతి వ్యవసాయం పండించే పంటలు ఆరోగ్యం వంతులుగా ప్రతి ఒక్కరు కూడా ఉంటారు కాబట్టి అందరు కూడా ఈ ఉత్పత్తులు కొన్ని ఆరోగ్య వంతులుగా ఉండాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది ఎం సి ఏ బుల్లయ్య ఐసిఆర్పిలు హాజరవడం జరిగినది

## ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి




పీలేరు మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు రాయచోటి శ్రీ కృష్ణమోహన్ ఆదేశాలతో ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను వినియోగించాలని రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ లేకపోవడంతోనే ప్రాణాలను కోల్పోతున్నారని పీలేరు సిఐ యుగంధర్ పేర్కొన్నారు. సోమవారము పోలీసు అధికారుల సిబ్బందితో కలిసి ఆయన హెల్మెట్, సీట్ బెల్ట్‌ల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సిఐ యుగంధర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్‌ను, కార్లలో ప్రయాణిస్తున్న వారు సీట్ బెల్ట్‌లను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ప్రమాదాలభారీన పడుతున్న ద్విచక్ర వాహనదారుల్లో చాలా వరకు ప్రాణ నష్టం జరుగుతున్నది హెల్మెట్ ధరించకపోవడం వల్లే అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాన్ని నడిపే వారితో పాటు వెనకాల కూర్చున్న వ్యక్తి సైతం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలకృష్ణ, రెండో ఎస్ఐ, సిబ్బంది, అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాలని అధిగమించాలి

**- ఘనంగా మిట్స్ ఎంసిఏ విభాగం పేరెంట్స్ మీట్**



కురబలకోట, మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్ళు వద్ద గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసిఏ విద్యార్థులకు పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి సమీఉల్లాషా.ఎస్,సీనియర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఎవీపీ),వెల్స్ ఫార్గో కంపెనీ, బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు నూతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,డేటా సైన్స్ బ్లాక్ చైనుపై పట్టు సాధించాలని ఆయన అన్నారు. విద్యార్థులు పరీక్షలే కాకుండా వీటిపై పట్టు సాధించాలని ఆయన అన్నారు. ప్రతి కంపెనీలో ప్రస్తుతం నూతన టెక్నాలజీలో ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ జరుగుతున్నదని, విద్యార్థులు ముందుగా ఇంటర్వ్యూ లలో అడిగే ప్రశ్నలపై పట్టు సాధించాలన్నారు. మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం (ఎంసిఏ) విద్యార్థులు,అధ్యాపకులు తల్లిదండ్రుల మధ్య బలమైన బంధాన్ని పెంపొందించడానికి ఈ తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించినట్లు కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన అన్నారు. కార్యక్రమం తమ కళాశాలలో, తమ పిల్లల చదువు వృత్తికి సంబంధించి తల్లిదండ్రుల ఆకాంక్షలు ఆందోళనలను ప్రస్తావిస్తూ, విద్యా, సహ-పాఠ్యాంశ పాఠ్యేతర కార్యకలాపాలపై సమగ్ర అవగాహనను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యార్థులకు వివిధ మెరిట్ స్కాలర్షిప్‌లు అందుబాటులో ఉన్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకు పోషణ లక్ష్య- ఆధారిత వాతావరణాన్ని కల్పించడంలో కళాశాలలోని అధ్యాపకులు యాజమాన్యం చేస్తున్న కృషికి తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలిపారు. తమకు సమాచారం అందించి, తమ వార్డు పురోగతిలో పాలుపంచుకునేందుకు ఏం.సి.ఏ విభా గము వారు తీసుకున్న చురుకైన చర్యలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్, అధ్యాప కులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్వేలు ఎన్సిసిక్యాడట్‌కు అభినందన



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ లాన్స్ కార్పోరల్ పులి దిలీప్ కుమార్ ఈనెల 21వ తేదీ నుండి 28 వరకు కేరళలో జరిగిన ఆల్ ఇండియా ట్రక్కింగ్ యాత్రలో పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థి దిలీప్‌ను అభినందించి, ధ్రువపత్రాన్ని, పథకాన్ని అందజేసినట్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లా డుతూ ఎన్సిసి సాహస కృత్యాలలో భాగంగా ఆల్ ఇండియా ట్రక్కింగ్ లో పాఠశాల ఎన్సిసి విద్యార్థి మహారాష్ట్ర, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, లక్షదీ ప్, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు ఎన్సిసి డైరెక్ట్ రేట్ క్యాడట్లతో కలిసి ట్రెక్కింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ట్రక్కింగ్ యాత్ర రోజుకు 14 నుండి 16 కిలోమీటర్ల వరకు చేయడం ద్వారా ఎన్సిసి విద్యార్థులలో సత్తువ, ఓర్పు, ఆత్మవిశ్వాసం, టీం స్పిరిట్, స్పిరిట్ డి కార్ప్స్, సాహసం , అన్వేషణ, అడవుల సంరక్షణ, పర్యావరణ పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించడం మొదలగు లక్ష్యాలను చేరుకోవడంతో పాటు, వివిధ రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చిన ఎన్సిసి క్యాడెట్లతో కలిసి జీవించడం, ఆహారపు అలవాట్లకు అలవాటు పడేలా చేయడం ద్వారా జాతీయ సమగ్రతలను ప్రోత్స హించడం, స్థానిక ఆచారాలు సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం వంటి వాటిని తెలుసుకోవడం జరిగిందన్నారు. ట్రక్కింగ్‌తో పాటు క్విజ్, పోస్టర్ మేకింగ్, ఎలక్యూషన్, కల్చరల్ కాంపిటీషన్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గరాజు, విశ్వనాథం, దిలీప్‌ని అభినందించారు.

## టిడిపి సభ్యత్వాలు భారీ సంఖ్యలో నమోదు ఓ చరిత్ర




మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, సభ్యత్వ నమోదు ప్రతి కార్యకర్తకు, కుటుంబానికి భరోసానిచ్చి కుటుంబానికి అండగా నిలుస్తుందని టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఏ. మస్తాన్, మహిళా నాయకురాలు నస్రీన్ తాజ్ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో మదనపల్లె మున్సిపాలిటీ 13, 14 వార్డులలో నస్రీన్ తాజ్ ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఎస్.ఏ మస్తాన్, నస్రీన్ తాజ్ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవతో సభ్యత్వ నమోదులో మదనపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారుమదనపల్లె నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రూ.100 చెల్లించి క్రీయాశీల సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమాను పార్టీ కల్పిస్తుందన్నారు. ఈ సభ్యత్వం ద్వారా కార్యకర్తలతోపాటు కుటుంబానికి అండగా నిలుస్తుందని,సంక్షేమ పథకాలు పొందవచ్చు నన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకటేష్, బావాజాన్, సాదిక్, నవీన్ పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తి సంపన్నమే సైన్స్ మేళా ఎంఈఓ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ విద్యార్థుల్లోని మేధాశక్తి బయటకు తీయడానికి సైన్స్ మేళా ఉపయోగకరమని ఎంఈఓ త్యాగరాజు పిలుపు నిచ్చారు. తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో సోమవారం మండలస్థాయి సైన్స్ మేళాలను చైర్మన్ శివకుమార్ ప్రారంభించారు. ఈనెల 28న జరిగిన పాఠశాల స్థాయి సైన్స్ మేళాలో ఎంపికైన విద్యార్థులు సోమవారం మండల స్థాయి సైన్స్ మేళాలో పాల్గొన్నారు. 8 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా కన్నె మడుగు హైస్కూల్‌కు చెందిన వర్షిత, దీపిక గ్రూప్ ప్రాజెక్ట్ తరఫున వేస్ట్ టు ఎనర్జీ ఎగ్జిబిట్, జ్యోతిరావు పూలే బిసి పాఠశాల థర్డ్ ఐ బ్లైండ్ ఇండివిజల్ ప్రాజెక్టుకు ఎస్ శేషాద్రి ఎంపికయ్యారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 31న జరిగే జిల్లా స్థాయి సైన్స్ మేళాలో పాల్గొంటారని తెలిపారు. సైన్స్ మేళాలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఎంఈఓలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, చైర్మన్ శివ కుమార్లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గైడ్‌టీచర్లు నాగలక్ష్మి, ఎల్ ఎన్ శాస్త్రి, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, సీఆర్పీలు సుధాకర్, బాలకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థి క్రీడల్లో దిట్ట

## జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన జతిన్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగిన అండర్ 14 ఫోర్త్ రోల్ బాస్కెట్ బాల్‌లో అన్నమయ్య జిల్లా రామపురం మండలం చిట్లూరు పంచాయతీ ఏకిలపల్లెకు చెందిన దేవదర్శన్ రెడ్డి కుమా రుడు నాగిరెడ్డిజతిన్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించినట్లు ఫోర్త్ రోల్ బాస్కెట్బాల్ కోచ్ కార్తీక్ రెడ్డి తెలిపారు మండలంలోని చిట్లూరు పంచాయతీ ఏకిలపల్లి పల్లెకు చెందిన జతిన్ రెడ్డి తిరుపతి క్యాండూర్ స్కూల్లో6వ చదువుతూ అండర్ 14 మహా రాష్ట్ర నాగపూర్‌లో జరిగిన ఫోర్త్ రోల్‌బాస్కెట్ బాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. అదే స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న నాగిరెడ్డి హన్షిత్ రెడ్డి వండర్ లెవెన్ గేమ్స్ లోబ్రోంజ్ మేడల్ సాధించారు. నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి కుమారులు జాతీయస్థాయిలో రోల్‌బాస్కెట్ బాల్‌లో ఓల్డ్‌మెడల్ బ్రాంచ్ మెడల్స్ సాధించడం పట్ల మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# మండల స్థాయి సైన్స్ ఫెయిర్



పుల్లంపేటమేజర్ న్యూస్: మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఆదర్శ పాఠశాల పుల్లంపేటలో ఘనంగా నిర్వహించడం జరిగినది. మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన వారి వివరాలు ఉపాధ్యాయ విభాగంలో ఎస్. ఫర్జానా విద్యార్థి విభాగంలో వ్యక్తిగత విభాగంలో జడ్పీ హైస్కూల్ కొత్త పేట నుండి పి ఓంకార్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. విద్యార్థుల గ్రూపు విభాగంలో బి. ప్రశాంత్ జె.మలికార్జున, జడ్పీ హైస్కూల్ కొత్తపేట నుండి ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అయిన జి. చక్రధర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అయిన లీలా శ్రీహరి, అనంతం పల్లె హైస్కూల్ హెడ్మాస్టర్ జయలక్ష్మి అన్ని పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# ప్రకృతి వ్యవసాయ కూరగాయలతోనే మంచి ఆరోగ్యం



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండలం మండల పరిషత్ కార్యాలయం వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ ఏపిఎం వసుంధర ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇంచార్జ్ ఎం సుబ్బరాయుడు తో కలిసి మండల పరిషత్ కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ కూరగాయల ఉత్పత్తులు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పడినటువంటి కూరగాయలు తినడం ద్వారా ఆరోగ్యం బాగుంటుంది ఎటువంటి జబ్బులు రావు ప్రతి ఒక్కరు ఈ పద్ధతిని పాటించి మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వసుంధర మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని ప్రతి ఒక్కరి పొలం నుండి కూరలు పంపిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు రావడం వాటికి మంచి గిరాకీ కూడా ఉంటుంది జరుగుతుంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో గోవిందు ఐసిఆర్‌పి రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వహించిన ఫార్మసిస్ట్ శివమ్మ



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గ్రేడ్ వన్ మెడికల్ ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తూ శివమ్మ పదవీ విరమణ పొందారు.ఇందులో భాగంగా సోమవారం ఆమెకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. డాక్టర్‌కిరణ్, డాక్టర్ అరీఫుల్ల, డాక్టర్ హసీనా, డెంటల్ డాక్టర్ నర్సారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఫార్మసిస్టుగా శివమ్మ సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. అంకితభావంతో పని చేసే ప్రజలలో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. శివమ్మ తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

# నూతన సంవత్సరం జాగ్రత్తగా జరుపుకోవాలి : సీఐ



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట మండలం బోయనపల్లిలో యువకులు యువతులకు హాస్టల్ యజమానులతో మన్నూరు రూరల్ సీఐ మహమ్మద్ అలీ సోమవారం సమావేశమయ్యారు సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాబోవు నూతన సంవత్సరానికి సంబందించి మరియూ ప్రతి రెస్టారెంట్లకు హాస్టళ్లకు కిరాణా షాపులకు అందరూ ఒక్కరు సి సి కెమెరాలు పెట్టుకోవాలి డిసెంబర్ 31న రాత్రుల్లో ముఖ్యంగా యువకులు కేకలు పెట్టడం డీజేలు పెట్టడం ద్విచక్ర వాహనాలపై ముగ్గురు తిరగడం ఇటువంటి చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మన్ను రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన వైకాపా నాయకులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో ఆదివారం ఓ శుభకార్యానికి హాజరైన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బిఏ ఖాజా,యువ నాయకుడు అరీఫ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్తమాన రాజకీయాల్లో ఎంపీ మిథున్ రెడ్డి ఓ సంచలన మన్నారు.కేంద్ర మంత్రులతో మాట్లాడి రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.ముఖ్యంగా పీలేరు మదనపల్లి నాలుగు వరుసల రహదారి,మదనపల్లికి మెడికల్ కళాశాల,కేంద్రీయ విశ్వవిద్యాలయం తీసుకురావడంలో ఆయన చొరవ అమోఘమన్నారు.వైసిపి అధికారంలో లేకున్నప్పటికీ ఏపీ ప్రయోజనాల కోసం తనవంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఎంపీ వారితో మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దని,కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.2029 మరోసారి వైకాపా అధికారంలోకి రానున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు.

## కొత్త సంవత్సరానికి హార్సిలీహిల్స్‌కు ప్రత్యేక సర్వీసులు

### - ఆర్టీసీ డిపో మేనేజర్ మూరే వెంకటరమణా రెడ్డి




మదనపల్లె, మేజర్‌న్యూస్ : జనవరి 01,2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మదనపల్లి -1 డిపో నుండి బి.కొత్తకోట మండలం లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నామని డిపో మేనేజర్ మూరే వెంకట రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం అయన మాట్లాడుతూ మదనపల్లి నుండి హార్సిలీ హిల్స్‌కు 12 బస్సులు, బి.కొత్తకోట నుండి హార్సిలీహిల్స్‌కు 4 బస్సులు, కాండ్లమడుగు క్రాస్ నుండి హార్సిలీహిల్స్‌కు 10 బస్సులు తంబళ్లపల్లె నుండి మల్లయ కొండకు 6 బస్సులు నడుపుతున్నామని,ఈ అవకాశాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిఎం కోరారు.

# స్పీకర్‌ను కలిసిన అద్దెపల్లి ప్రతాప్ రాజు



రాజంపేట మేజర్ న్యూస్: భీమవరంలో తన సొంత నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణమ రాజు ని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ ఛైర్మెన్ కానకరాజు సూర్య ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ శ అద్దేపల్లి ప్రతాప్ రాజు సమాసమ ఈ సమావేశంలో రాజంపేట నియోజకవర్గం లో ఉన్న సమస్యల గురించి వివరించారు అన్నమయ్య డ్యాం రోడ్ల మరమ్మత్తులు వైసీపీ హయాంలో అక్రమాలకు గురైన భూముల గురించి ఇంటి స్థలాలు కూడా వదలకుండా వైసిపి నాయకులు కబ్జా చేశా మీ సమావేశంలో స్పీకర్ కు వివరించడం జరిగిందన్నారు స్పీకర్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాలు నుంచి గురించి తెలియజేస్తానన్నారు భూకబ్జాలు పాల్పడిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు విధంగా వైసిపి హయాంలో దిగిపోయిన అన్నమయ్య డ్యాం త్వరగా నిర్మిస్తామని గ్రామీణ స్థాయి నుంచి రోడ్లు పోయిస్తామని అన్నారని అద్దేపల్లి ప్రతాప్ రాజు ఈ సమావేశంలో మాట్లాడడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# సంజీవిని మల్టీ హాస్పిటల్ తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ లోని సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని సోమవారం చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్ తనిఖీ చేశారు. వివరాల్లోకి వెళ్తే సంజీవిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీని మంజూరు చేసిన విషయం పాఠకులకు విదితమే ఆ హాస్పిటల్లో సూపర్ స్పెషాలిటీ ఉండవలసిన వసతులు లేకపోయినప్పటికీ సూపర్ స్పెషాలిటీహాస్పిటీ ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి కొంత నలతగా ఉందని డాక్టర్ ను సంప్రదించగాక పేషెంట్ కు గుండె కి సంబంధించిన సమస్య ఉన్నది అని పేషెంట్ ని భయభ్రాంతులకు గురిచేసి జబ్బు నిర్ధారణ కోసం టెస్టులు చేయాలని పేషెంట్ వద్ద భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో డిప్యూటీ డబ్ల్యు డి అండ్ హెచ్ ఓ మల్లేష్ ఆసుపత్రిలో పేషంట్ల కోసంఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు.ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి కూడా గుండె ప్రాబ్లం అంటూ వైద్యం పేరుతో అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారంటూ ఆసుపత్రికిఏటువంటి వసతులు లేనప్పటికీ ఆ ఆసుపత్రి బిల్డింగ్ కి ఆరోగ్యశ్రీ ఏ విధంగా ఇచ్చారు అని పలు ఆరోపణలు రావడంతో తనిఖీలు నిర్వహించినఅనంతరం ఈ నిర్వహణపై రిపోర్టు రాసి జిల్లా ఉన్నతాధికారులకునివేదిక అందజేస్తామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రి పై చర్యలు తీసుకుంటామని అడిషనల్ డిఎంహెచ్వో వో తెలిపారు.

## ఎంపిడిఓ జవహర్ బాబును పరామర్శించిన ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు చెంచుల దేవిడ్ సత్య రాజు



కడప, మేజర్‌న్యూస్ : కడప రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గాలివిడు ఎంపీడీవో జవహర్ బాబు ను (ఏపీ రాష్ట్ర మాల మహానాడు జాగట విజయ శేఖర్ వర్గం) రాష్ట్ర మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు చెంచుల దేవిడ్ సత్యరాజ్, కడప జిల్లా యూత్ అధ్యక్షులు జాకట దినేష్ లు కలిసి సోమవారం పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడు తూ విధి నిర్వహణలో ఉన్న ఎంపీడీవో జవహర్ బాబు పైన దాడిచేసి గాయపరచడం అత్యంత హేయమైన చర్యగా భావిస్తూ వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు.మరోసారి ఇటు వంటివి పునరావృతం కాకుండా ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అధికారుల, ఉద్యోగస్తులపై ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ ప్రెసిడెంట్ దీపక్ పాల్గొన్నారు..

## గంగమ్మ దేవస్థానం భూమి ఆక్రమించిన పై చర్యలు తీసుకోండి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : కొత్తపేట గంగమ్మ దేవస్థానం భూములు అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ నాయక్ కు కంప్లైంట్ చేసినట్లు గంగమ్మ దేవస్థానం ఆలయ ఎండోమెంట్ అధికారి రవిశేఖర్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట గంగమ్మ దేవస్థానం పేరిట ఉన్న భూముల సర్వేనెంబర్ 1257/1లో విస్తీర్ణం 12.60 భూమి ఉన్నదని ఈ భూమిని గతంలో కొందరు కౌలుకు చేసుకునేవారాన్ని ప్రస్తుతం ఆ భూమి లో పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటేదానికి గుంతలు త్రవ్వించగా వాటిని కొత్తపేట గ్రామానికి చెందిన పాలకొండయ్య కుమారుడు చిన్న మౌలా వచ్చి ఆ భూమి మా పేరుతో రిజిస్టర్ అయినదని అందువలన ఆ భూమి నందు మీరు చెట్లు నాటే దానికి అర్హత లేదని భూమి నందు గుంతలు పూడ్చివేసినట్లు ఆయన తెలిపారు,అందువలన చిన్న మౌలా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

## కొత్త సంవత్సరం ఒక్కరోజు ముందే పింఛన్లను పంపిణీలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి ఒకటో తేదీకి ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కూటం ప్రభుత్వం ఎప్పటికప్పుడు పింఛన్దారులకు శుభవార్తలు తెలుపుతోందని పురపాలక సిబ్బంది తెలిపారు.కోడి కూయకముందే వాలంటీరు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లు ఇచ్చేవారు అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి యధావిధిగా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ఒక్క నెల కూడా డబ్బులు ఆపకుండా ఎప్పటికప్పుడు అర్హత కలిగిన పింఛన్దారులకు అందిస్తోందని, కొన్ని సందర్భాలలో ఒకటో తారీకు ఆదివారం రావడంతో కూటమి ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని,2025 జనవరి ఒకటో తారీకు ముందు రోజు డిసెంబర్ 31 వ తారీకు పింఛన్దారులు ఇబ్బంది పడకుండా పింఛన్లు అందించడం జరుగు తుందని తెలిపారు.

## ఘనంగా బొమ్మన విజయ్ జన్మదిన వేడుకలు



కడప, మేజర్‌న్యూస్ : బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ జన్మదిన వేడుకలను బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బివి సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం జరిగినవి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి హాజరై గజమాలవేసి భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా బొమ్మన విజయ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. బొమ్మన విజయ్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి, బీరం సుబ్బారెడ్డి, లక్ష్మనాద్ రెడ్డి, లక్ష్మీనాథ్, శ్రీకాంత్, సాయి ఈశ్వర్, శ్రీనివాసులు, వినోద్ కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ఘన మద్దిలేటి



కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలి.. నేడు రాత్రి 9 గంటల నుంచి కలసపాడు మండలంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంక్షల అమలు..బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం తాగి మరియు సైలెన్సర్ తీసివేసి బైక్స్ నడిపితే కఠినమైన చర్యలు తీసుకోబడును. నేడు రాత్రి 9 గంటల నుండి బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తాం.. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు ..తల్లిదండ్రులకు పోలీసుల వారి సూచన. బహిరంగంగా డీజేలకు అనుమతి లేదు. బహిరంగ ప్రదేశాలలో అనగా ప్రతి టౌన్ లోని రోడ్ల పైన సర్కిల్ లలో నూతన సంవత్సర వేడుకల కు అనుమతి లేదు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.. దయచేసి ప్రజలు యువకులు. పోలీసులకు సహకరించాలి.. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. కలసపాడు ఎస్సై ఘన మద్దిలేటి పేర్కొన్నారు.

## గ్రామాలను కమ్మేసిన పొగ



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండల గ్రామాలలో కొన్ని రోజులుగా మంచుదుప్పటి కమ్మేసింది.దీంతో వేకువన, పొద్దుకూకిన తర్వాత వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నారు పొలాల్లో కూడా పొగమంచు కురుస్తుండడంతో కంది, శెనగ, చీనీ,రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పూత,పిందెలు రాలిపోతున్నాయని ఆవేదన చెందు తున్నారు. మంచుధాటికి అక్కడక్కడా చలిమంటలు వేసుకుని జనం సేదతీరుతున్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్న యోగివేమన ప్రిన్సిపాల్

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: యోగివేమన యూనివర్సిటీలో పీజీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యం.వివరాలల్లోకి వెళితే 2019- 2021 లో కడప జిల్లా లోని జమ్మలమడుగు కు చెందిన ఓ విద్యార్థి యూనివర్సిటీ లో జర్నలిజం కోర్స్ పూర్తి చేసాడు. జనవరి 02 వ తేది అతనికి పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్ ఉండటం తో యూనివర్సిటీ లోకి వెళ్లి అడుగగా నువ్వు పాత ఫీజ్ బ్యాలన్స్ ఉన్నావు అది కడితే ఇస్తామని అన్నారు. ఆ విద్యార్థి భవిష్యత్తు బాగుంటుంది కదా అని బాలన్స్ ఫీజ్ అమౌంట్ కట్టారు. దాని తరువాత ఒక 3 రోజులు యూనివర్సిటీ తిప్పుకొని ఒకరి మీద ఒకరు సాకులు చెప్పుకొని సర్టిఫికెట్స్ కనపడలేదు అని చెప్పారు. ఓ స్త్రీ రేపు రా అన్నట్టు గా ఇలాగే ఓ 10 రోజులు సాగింది. మా సర్టిఫికెట్స్ కావాలి అని ఎవరైనా వెళ్తే కనపడలేదు. పోయాయి, అసలు నువ్వు ఇచ్చావా అని ప్రిన్సిపాల్ రఘునాథ రెడ్డి విద్యార్థులతో హాస్యస్పదంగా అంటున్నారు.ఫైనల్ ప్రిన్సిపాల్ ను గట్టిగ అడుగటంతో సర్టిఫికెట్స్ పోయాయి. కావాలంటే పోలీస్ కంప్లైంట్ ఇచ్చుకోపో నీకు చేతనైంది చేసుకోపో అని అని తెగేసి చెప్పారు.

## ప్రజల కోసమే రెవెన్యూ సదస్సు

### దిగువ తంబళ్లపల్లెలో రెవెన్యూ సదస్సు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామపంచాయతీ లోని దిగువ తంబళ్లపల్లె లో సోమవారం రెవిన్యూ సదస్సులో మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ మధురవాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరి భూ సమస్యను పరిష్కరించేందుకు రెవిన్యూ యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు లబ్ధిదారులకు ఎల్లవేళలా సహాయ సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తుందని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ సర్వేయర్ నారాయణ వీఆర్వో, విజయమ్మ వీఆర్ఏ గిరి గ్రామపంచాయతీ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### సీఐ శ్రీనివాసులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో మంగళవారం రాత్రికి పోలీసులు ఆంక్షలు విధించడం జరిగింది.న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం రాత్రి నుండి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం సేవించి ద్విచక్ర వాహనం యొక్క సైలెన్సర్ తీసివేసి బైక్స్ నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం రాత్రి 9 గటల నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తాం అన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని రోడ్ల పై మరియు సర్కిల్ లలో నూతన సంవత్సర వేడుకలకు అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. పట్టణంలో బైక్ రైడర్స్ ను అదుపు చేసేందుకు పలు సర్కిల్‌ల వద్ద బ్యారికెడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

### సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర అమిత్ షాను తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు నిరసనలకు పిలుపునిచ్చాయి. మండల కేంద్రం లోని ఐదు రోడ్ల కూడలిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది..ఈ సందర్భంగా సిపియం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ మనువాద మతోన్మాద కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని వారు అన్నారు. ఈ మతోన్మాద చర్యను ప్రజలు, ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఎంతయినా ఉందన్నారు. అమీషాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రవణమ్మ, ప్రసాద్, హరి, కార్యకర్తలు చిన్నప్ప, గురు, శీను, వెంకటేష్, రామ్మోహన్, గురయ్య, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసులు ఆంక్షలు

### 31న 30 పోలీస్ యాక్ట్ అమలు – సీఐ షేక్ రోషన్




కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం సర్కిల్ పరిధిలోని (కమలాపురం, వల్లూరు మండలాల పరిధిలో నూతన సంవత్సరం 2025 సందర్భముగా డిసెంబర్ 31 రాత్రి 9 గంటలకు, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది సీఐ షేక్ రోషన్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం సర్కిల్ పరిధిలోని యువకులకు ప్రజలకు తెలియజేయడమేమనగా కడప జిల్లా ఎస్ పి, జిల్లా అడిషనల్ ఎస్ పి, కడప సబ్ డివిజన్ డి.ఎస్.పి,ఆదేశాల మేరకు డిసెంబర్. 31న నూతన సంవత్సరం వేడుకల సంబంధించిన ఈ క్రింది సూచనలను జారీచేయడమైనది. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుంచి ఉదయం 5.00 గంటల వరకు కమలాపురం, వల్లూరు పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో, అన్ని ప్రధాన కూడళ్ళలో డ్రంక్,డ్రైవ్, వాహన తనిఖీలు చేయబడుతుందని తెలిపారు మద్యం తాగి వాహనం నడపడం మోటర్ వాహనాల చట్టం 185 ప్రకారం నేరం. దానికి రూ.10,000 జరిమానా లేక 6 నెలల జైలు శిక్ష. అమలు చేస్తారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుందని తెలిపారు. కమలాపురం మండల పరిధి లోని సంబటూరు బస్టాండ్, కడప, కమలాపురం రోడ్‌లోని నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి కమలాపురం అడ్డ రోడ్ వరకు, వల్లూరు మండలం లోని గణేషపురం నందు రాత్రి 10.00 గంటల నుంచి ఉదయం 3.00 గంటల వరకూ పోలీసుల గస్తీ ఉంటుంది. బైకులు అకారణంగా రోడ్లపైకి అనుమతించబడవని ఎవరైనా రూల్స్ అధిక్రమించి తిరిగితే కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు. మద్యం షాపులు కూడా గవర్నమెంట్ అనుమతించిన సమయం వరకే తెరచి వుంచాలి అలాకాకుండా ఎక్కువ టైంలో తెరిచి ఉంచిన కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేపడుతుందని వారు తెలిపారు .

## నా భూమికి దారి వదలండి మహాప్రభో..!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

**నక్కోనిపల్లె - ధన్నవాడ రహదారిని మూసి వేయడం అన్యాయం...**

నక్కోనిపల్లె నుంచి ధన్నవాడకు వెళ్లే రహదారిని సోలార్ యాజమాన్యం మూసి వేయడం అన్యాయమని నక్కోనిపల్లె రైతులు వాపోయారు. ఈ మేరకు వారు సోమవారం జమ్మలమడుగు ఆర్డిఓను కలిసి ఫిర్యాదు చేశారు. నక్కోనిపల్లి ధన్నవాడ మధ్యలో రహదారి ఉన్నట్లు రెవిన్యూ మ్యాప్ లో కూడా ఉందని, నేటికీ పాదచారులు, పశువులు ఈ రహ దారిలోనే సంచరిస్తుంటాయని, అలాంటి రహదారిని మూసివేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. సోలార్ యాజమాన్యానికి ప్రభుత్వం అప్పగించిన భూమికి మాత్రమే కంచే వేసుకునేలా ఆదేశించాలని, ప్రజలు వెళ్లే దారులను వదిలిపెట్టాలని వారు ఆర్డీవోకు విన్నవించారు.

## లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోండి

### సిఐకి జేసిఎస్ కన్వీనర్ వినతి



పులివెందుల, మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21 పుట్టినరోజు సందర్భంగా నూతన క్రిస్మస్ సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా పులివెందుల పట్టణంలో జెసిఎస్ కన్వీనర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్ప ఏర్పాటు చేశారు. క్రిస్మస్ పండగ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు పూలంగల్లు పాత బస్టాండు బోలె వాడి దగ్గర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు కానీ ఈనెల 24 25 తేదీల్లో కొంతమంది వ్యక్తులు ఫ్లెక్సీలు చించి వేశారని సోమవారం సాయంత్రం పులివెందుల అర్బన్ సీఐ నరసింహులుకు జేసిఎస్ కన్వీనర్ కిషోర్ వినతి పత్రం సమర్పించారు మిక్సిచించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

## సామాన్య కుటుంబం నుంచి చీఫ్ సెక్రెటరీదాకా

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయానంద్
### నీతి నిజాయితీకి మారుపేరు
### అయ్యవారిపల్లె గ్రామంలో సంబరాలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: నీతి నిజాయితీకి ఆఐఏఎస్ అధికారి మారుపేరు సామాన్య కుటుంబంలో పెరిగి ఎంతో కష్టపడి చదివి 1992వ బ్యాచ్ ఐఏఎస్‌కు సెలెక్ట్ అయ్యారు కలెక్టర్ జెన్కో సిఎండి రాష్ట్ర ఎన్నికల అధికారి ఇందన శాఖ ఎన్నో ఉన్నత పదవుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న కావేటి విజయానంద్ ను ప్రభుత్వం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించింది ఆయన స్వస్థలం రాజుపాళెం మండలం అయ్యవారిపల్లె గ్రామం ఆయన తండ్రి కావేటి నరసింహులు పశువైద్యునిగా పదవి విరమణ చేశారు విజయానంద్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో ఆ గ్రామంలో సంబరాలు అంబరాన్నిఅంటుకున్నాయి విజయానంద్ విద్యాభ్యాసం ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే అభ్యసించడంతో ఆయన మిత్రులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు సామాన్య కుటుంబం నుంచి ఐఏఎస్ కు సెలక్ట్ అయి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియమితులు కావడం గొప్ప విషయం అని ఈ పదవిలో ఇంకా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలనిఆ గ్రామ మండల ప్రజలు కోరుకుంటున్నారు

# కుల రాజకీయాలు వైయస్సార్ పార్టీకే చెల్లు

## - డిప్యూటీ సీఎంపై మిథున్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : రాయచోటి నియోజకవర్గం, గాలివీడు ఎంపిడిఓపై వైకాపా నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో మానవత దృక్పథంతో గాయపడిన ఎంపీడీవోను పరామర్శించి ఉపముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా కల్పిస్తే,దీనిపై ఆదివారం మదనపల్లిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కులరాజకీయాలు చేస్తున్నారని ఆరోపించడం అర్ధరహితమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.సోమవారం నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కుల రాజకీయాలు వైయస్సార్ పార్టీకే చెల్లుతా యని, కూటమి ప్రభుత్వానికి అన్నివర్గాలు సమానమేనన్నారు. గత వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి నారాయణస్వామికి కనీసం స్టేజిమీద కుర్చీ ఇవ్వకపోవడం,దళిత డాక్టర్ సుధా కరపై దాడి చేసి అవమానించిన ఘటనలు ఎంపికి గుర్తు లేదా అని ప్రశ్నిం చారు. 1250 నామినేటెడ్ పోస్టులు ఉంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ అందులో 750 పోస్టులు తమ సామాజిక వర్గానికి కేటాయించడమే వారి కుల పిచ్చికి నిదర్శనన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని కొనియాడారు.గత ప్రభుత్వ పాలనలో ముఖ్యంగా ఎర్రచందనం స్మగ్లరుగా పేరుగాంచిన వైసీపీ నాయకులు బాబ్‌జాన్ నివాసంలో ఎంపీ పాత్రికేయుల సమావేశం నిర్వహించి తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శిం చారు. ఇక మదనపల్లి బిటి కళాశాలను చేస్తూ జీవో జారీ చేశామని తెలపడం హాస్యాస్పదమన్నారు.కేవలం 11 ఎకరాల స్థలంలో యూనివర్సిటీ నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని మిథున్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు.రాయలసీమ వాసుల చిరకాల ఆకాంక్ష అయిన కడప-పెండ్లి మర్రి- మదనపల్లి- బెంగళూరు రైల్వే లైనును పక్కదారి పట్టించిన సమయంలో మిథున్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.ఎంపీ ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని,రాజంపేట పార్లమెంట్ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో రాచవేటివారిల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ నరసింహులు, శంకర, వెంకటరమణ పాల్గొన్నారు.

# పశువులు, కోళ్ల పెంపకంలో మెలకువలపై రైతులకు అవగాహన



కలికిరి మేజర్ న్యూస్ : పశువులు కోళ్ల పెంపకంలో మెలకువలపై రైతులకు శిక్షణ కార్యక్రమం సోమవారం కేవీకే కలికిరిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె వి కే సమన్వయకర్త డాక్టర్ కే. మంజుల మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో దాదాపు ప్రతి రైతు వ్యవసాయంతో పాటు పాడి సంపద కూడా కలిగి ఉండడం సంతోష దాయకమని తెలియజేస్తూ కె వి కె నందు సమీకృత వ్యవసాయ విధానాన్ని నమూనా పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ కే నవీన పశువైద్య శాస్త్రవేత్త మాట్లాడుతూ పాడి కోళ్ల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులను పాటించడం వలన వ్యాధి వృద్ధిని తగ్గించి అధిక లాభాలు గడించవచ్చు అని, సమయానుకూల టీకాలను వేయించాలని తెలియజేశారు. వీటితోపాటు సమతుల్యమైన ఆహారం అందించడం ద్వారా పోషక లోపాల వలన వాటిలో నష్టాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. అనంతరం రైతుల సందేహా లకు సమాధానాలు ఇచ్చారు. చివరగా గ్రామ ప్రియకోళ్లను తార్పలిన్ పట్టలు డ్రమ్ములు, సికెచర్స్ మొదలకు వ్యవసాయానికి ఉపయోగపడే వస్తువులను ఎస్సీ ఉప ప్రణాళిక కింద రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమా నికి కె.వి.కె సిబ్బంది, మర్రికుంట పల్లి, అండేకురపల్లి, ముడియంవారిపల్లి, బాలెంవారిపల్లి రైతులు, మహానంది వ్యవసాయ కళాశాలవిద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వం ఎంబిఏ,ఎంసిఏ విద్యార్థులకు పవర్ బిఐ వర్క్‌షాప్

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ, ఎంసిఏ విద్యార్థుల కోసం డిసెంబర్ సోమవారం ప్రత్యేక పవర్ బిఐ వర్క్‌షాప్ నిర్వహించబడింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఎల్టిఐ మైండ్ ట్రీ (బెంగుళూరు)లో టీం లీడరుగా పనిచేస్తున్న రమేష్ కళాశాలకు విచ్చేసి,ఆయన పవర్ బిఐ యొక్క ప్రాముఖ్యత,డేటా విశ్లేషణ, విజువలైజేషన్ సామర్థ్యాలను విద్యార్థులకు తెలియజేసి, ఆన్‌లైన్ డేటా విశ్లేషణతో బిజినెస్ డెసిషన్లను తీసుకోవడంలో పవర్ బిఐ ఎలా సహాయపడుతుందో ప్రాక్టికల్ సేషన్లతో వివరించారు.ప్రస్తుత డిజి టల్ యుగంలో పవర్ బిఐ వంటి టూల్స్ ప్రాధాన్యత దృష్ట్యా,ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ఎంతో ఉపయోగపడు తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.డి.రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టిఐ మైండ్ ట్రీ నుంచి రమేష్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి, ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,ఎంబీఏ,ఎంసిఏ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకు నిలువెత్తు నిదర్శనం మురుగేషన్ పిచ్చిముత్తు




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ తండ్రి మురుగేషన్ పిచ్చిముత్తు వర్ధంతిని సంస్థ చిన్నారులకు స్వెటర్లు దుప్పట్లు వితరణ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి శానిటోరియం ఏవీఎం గుడ్ న్యూస్ విజయ్ కుమార్లకు చిన్నారులు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఎంపీ ఆనందన్, పట్నం గిరిజమ్మాల్,జనరల్ సెక్రెట రీ ఏ.కవితారాణి, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు, అతిథులు తనకంటి వేణు గోపాల్ రెడ్డి, విజయ్ కుమార్, దిల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ జమ్మలమడుగు మోహన్,చైతన్య అనాధాశ్రమంలోని చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు మురిగేషన్ పిచ్చిముత్తు చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ స్ఫూర్తి ప్రదాత మురిగేషన్ పిచ్చిముత్తు అనాధగా, వారాలబ్బాయిగా, వీధి బాలుడుగా ఉంటూ, ఆకలికి ఆశ్రయానికి, నిలువనీడలేక ఎంతో ఇబ్బందులు పడి,ఎన్నో ఎదురు దెబ్బలను, ఎదుర్కొని ఆ కాలంలో బిఎస్సి అగ్రికల్చర్ చదివి శ్రీశైలం తుంగభద్ర డ్యామ్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్గా రిటైర్డ్ అయి, చివరకు తన ఉన్న ఇల్లును శ్రీశైలంలో ఒక అనాధాశ్రమంకి రాసిచ్చిన మహానుభావుడని కొనియాడారు. అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, చిన్నారులకు వృద్ధులకు దుప్పట్లు స్వెటర్లు అందజేశారు. అన్నదానంతో కార్యక్రమం నిర్వహించారు.

## బిజెపి నాయకుడు అల్పాహార వితరణ

మేజర్ న్యూస్: బిజెపి రాష్ట్ర బి సి కార్యదర్శి గోపినేని హిమగిరి నాథ్, కృష్ణ సుమంత్‌లు తన తండ్రి స్వర్గీయ గోపినేని కొండయ్య యాదవ్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అరవపల్లి ఆర్ అండ్‌బి బంగ్లా ఆవరణము నందు పేదలకు అల్పాహార వితరణ చేయటం జరిగింది. పేదలకు ప్రతి ఒకరు తమకు తోచిన విధంగా సహాయం చేయడం గొప్ప విషయం అని మన్నెం రామోహన్ అన్నారు. కార్యక్రమంలో గోపినేని హిమగిరినాథ్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుర్రా మణి యాదవ్,మన్నెం. రామమోహన్, పోతురాజు మస్తాన్,కొత్తపల్లి రాజాచారి, మోడపోతుల రాము,గాడి సునీల్ రెడ్డి, ఆనంది వేణు, గుండు సురేష్, తాటి సుబ్బారాయుడు, జుల్ఫికర్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లంపేట బిజెపి అధ్యక్షులుగా మనోహర్ రెడ్డి




పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల బిజెపి అధ్యక్షులుగా కమలాపురం మనోహర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తోట శ్రీనివాసులు వ్యవహరించారు. దీంతో బీజేపీ అధ్యక్షులుగా కమలాపురం మనోహర్ రెడ్డి నూతనంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గడికోడ రామకృష్ణయ్య సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంక్షోభానికి జగనే కారణం

## మీడియా సమావేశంలో రాజంపేట ఇన్ ఛార్జి బాలసుబ్రమణ్యం

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: విద్యుత్ సంక్షోభానికి కారణం మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాజంపేట ఇన్చార్జి సుగవాసి బాల సుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి లోని బాలసుబ్రమణ్యం కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ మనుగడకు సంక్షోభం ఏర్పడుతుందని జగన్ ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రంలో ప్రతి కలెక్టరేట్ కార్యాలయాల వద్ద వైసిపి నాయకులు ధర్నాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ సంక్షోభంలో పడటం మీ నా యకుడి ప్రవర్తన వల్ల కాదా అని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అకేపాటి అమర్నాథ్ రెడ్డిను ప్రశ్నించారు. 2014 వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రారంభంలో 2కోట్ల 25 లక్షల యూనిట్ల లోటు విద్యుత్ ఉండేదన్నారు. అనంతరం 2019వ సంవత్సరంలో చంద్రబాబు పాలన ముగిసే సమయానికి మిగులు విద్యుత్ ను ఉంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యుత్ సం క్షోభంలో పడిం దన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్లు భారం వేశారన్నారు. మైలవరంలో 7 వేల మెగా యూనిట్ల ప్లాంటును ధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. విద్యుత్ కొరతను సృష్టించి కొనుగోలు పరంగా లాభాలు పొందింది మీరు కాదా అన్ని పశ్నించారు. రాష్ట్ర ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రంలో లక్షా 29 వేల కోట్ల విద్యుత్ బారాలు పడ్డాయన్నారు. రాష్ట్రంలో ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కట్టారా అని ప్రశ్నించారు. అధికారం అడ్డం పెట్టుకుని దేశానికి చెడ్డ పేరు తెచ్చారన్నారు. మీరు గత 5 సంవత్సరాల కాలంలో చేసిన గాయాలు వచ్చే 50 సంవత్సరాల వరకు చెరిగిపోవు అని అన్నారు. అబద్దాల పాలన ముగిసిందని, తప్పుడు ధర్నాలు మానుకో వాలని ఆయన హితవు పలికారు. అసలు ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు వైసిపి నాయకులు ఉందా అని ప్రశ్నించారు. పొలవరంలో హైడిల్ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పొలవరం పూర్తి చేయలేకపోవడం వల్ల ఎన్ని వేల కోట్లు ప్రజలపై భారం పడిందో తెలుసా శ్రీకాంత్ రెడ్డి అని ప్రశ్నించారు. కడపలోని షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ షాపు చాలా చిన్నది. మీ ప్రభుత్వ హయాంలో కొన్ని వేల కోట్ల టన్ ఓవర్ కు చేరుకున్నదంటే మీ నాయకుడి హస్తం లేదా అని ప్రశ్నించారు. హైదారాబాదులోని కూకట్ పల్లి లోని హిందూజలకు చెందిన 10 ఎకరాలు జగన్ బినామీలు కబ్బా చేయలేదా అని ప్రశ్నించారు.




సెకి ఒప్పందంలో జగన్ రూ.1750 కోట్లు లంచం తీసుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయింది తెలుసా శ్రీకాంత్ రెడ్డి. ఈ విధంగా విద్యుత్ చార్జీలు పెంచి అయనే ధర్నాలు చేయమనడం సిగ్గు చేటు అన్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కి పూర్తి చేయకపోవడం వల్ల 4737 కోట్ల నష్టం వచ్చిందన్నారు. జెన్ కో విద్యుత్ ప్లాంటు కు నాసిరకం బొగ్గును సరఫరా చేసింది విజయసాయి రెడ్డి కాదా అని ప్రశ్నించారు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్దంగా ఉన్న కృష్ణపట్నం, విటిపిఎస్ ను ఎందుకు ప్రారంభించలేదన్నారు. కావాలని విద్యుత్ కొరతను సృష్టించి కమీషన్ల కోసం బయట మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ ను కొనుగోలు చేయడం వల్ల 2700 కోట్ల నష్టం వచ్చిందన్నారు. వీటి అన్నింటికి కారకుడు జగన్ మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో కదం తొక్కిన టిడిపి శ్రేణులు

**కోరం లేక మండలమీట్ వాయిదా**
**ఓట్లతో గెలవని ప్రజాప్రతినిధులు గోబ్యాక్**
**రాజీనామాలు చేసి ప్రజాక్షేత్రంలో గెలిచి రండి**
**తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు సవాల్**



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి సూచనలతో తంబళ్లపల్లి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా వందలాది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు ఎంపీడీవో కార్యాలయం వద్ద కదం తొక్కారు. ఉదయం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం అడ్డుకోవడానికి టిడిపి శ్రేణులు తిష్ట వేశారు. తొలుత ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, అధికారులు సర్వసభ్య సమావేశం గదిలో 12 గంటల వరకు వేచి చూసినా ఎంపీటీసీలు రాక కోరం లేకపోవడంతో సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. కార్యాలయం ఎదుటే ఉదయం 8 గంటల నుండి ఆవరణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జెండాలతో దొడ్డిదారి ఎంపిటిసిలు గోబ్యాక్ నినాదాలతో హోరెత్తించారు. కార్యాలయం పసుపు మయంగా మారింది. ఈ సందర్భంగా తంబళ్లపల్లె సమన్వయ కర్త సీడ్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ గత వైకాపా నాయకులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ఎంపీటీసీ ఎన్నికల్లో దౌర్జన్యంగా ప్రత్యర్థులను భయభ్రాంతులను చేసి ఏకగ్రీవం చేసుకున్నారని దమ్ముంటే ఎంపీటీసీలు రాజీనామా చేసి తిరిగి ప్రజాక్షేత్రంలో ప్రజల ఓట్లతో గెలిచి సమావేశానికి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. కాదని సమావేశానికి రావాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సమావేశాన్ని అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. నేటి టిడిపి కూటమిపాలనలో ప్రజాస్వామ్యం ప్రాణం పోసుకొని ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఘనత మా ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత చెరువు సంఘం ఎన్నికల్లో సైతం మా సత్తా చూపామని భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన వైకాపాకు ప్రజల ఆశీస్సులతో తగిన బుద్ధి చెప్తామని ధీమాగా చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కురబలకోట అధ్యక్షుడు వై జి సూరి, మహిళా నాయకురాలు సిద్ధమ్మ, బీసీసెల్ అధికార ప్రతినిధి తులసీదర్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్, చెరువు సంఘాల ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, తుమ్మ చెట్లపల్లి సూరి, కన్నెమడుగుబాబు, సోమశేఖర్, జైపాల్ నాయుడు, గోపి దీన్ని చంద్ర, పురుషోత్తం, శివరాం, నరసింహులు, వీరాంజనేయులు, మ్యూజికల్,గ్రామ ప్రధాన కార్యదర్శి శివ, భాస్కర్, జగదీష్, పెద్ద వీరభద్ర, బిజెపి నాయకులు రాఘవరెడ్డి, లక్ష్మయ్య, రామి గానిపల్లి శంకర్‌రెడ్డి, ముద్దలదొడ్డి శంకర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, జనసేన నాయకుడు ఎద్దుల నర్సింహులు, రాజారెడ్డి, వందలాదిగా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కళ్యాణ వేదిక వద్ద అభివృద్ధి పనులు పరిశీలన



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ 2025 ఏప్రిల్ మాసంలో టీటీడీ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వ హిస్తున్న నేపథ్యంలో శ్రీరాముని కళ్యాణ వేదిక వద్ద గుత్తేదారులు నిర్వహిస్తున్న పనుల పరిశీలన నిమిత్తం సోమవారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఒంటిమిట్టకు జరిగింది. ముందుగా ఆయన ఆలయంలోని గుత్తేదారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి బ్రహ్మోత్సవాల సమయాని కల్లా పూర్తి పనులు నిర్వహించాలని తెలియజేశారు. టీటీడీ పరిపాలన భవనంలో ఆలయ టిటిడి అధికారులకు సమావేశం నిర్వహించి 2025 ఏప్రిల్ మాసంలో టిటిడి ఆధ్వర్యంలో కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో కొన్ని కీలక విషయాలు కూడా అధికారులతో చర్చించడం జరిగింది. అనంతరం ఆయన కోదండ రామస్వామి కళ్యాణ వేదిక వద్ద చేపడుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఒంటిమిట్ట సమస్యలపై ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు. గంగిరెడ్డి, కొత్తపల్లె. బొబ్బిలి రాయుడు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా వారు జేఈఓతో మాట్లాడుతూ టీటీడీకి అనుసంధానంగా ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టలో చికెన్ దుకాణాలు 400 మీటర్లు దూరంలో ఏర్పాటు చేయాలని ఆలయ సరిహద్దుల్లోని 100 మీటర్ల లోపల చికెన్ దుకాణాలు నెలకొని ఉండటం చేత వాటిని తొలగించాల్సిందిగా పలుమార్లు ఆలయ అధికారులకు తెలియజేయడం జరిగిందని కానీ వారు ఆ దుకాణాలను తొలగించడంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. అదేవిధంగా కళ్యాణ వేదిక వద్ద పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరుగుతున్నాయని అప్పుడప్పుడు శుభ్రం చేయించాలని టీటీడీ కళ్యాణ మండపం ఉన్నందువల్ల ఇక్కడ పెళ్లిళ్లు ఎక్కువగా జరుగుతూ ఉంటాయని పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉన్నందువల్ల విషపురుగుల వల్ల ప్రజలకు ఇబ్బందులు వస్తాయని ఈ సమస్యలను తీర్చాలంటూ ఆయనకు తెలియజేశారు. ఆంధ్ర భద్రాచలం కావడం చేత పలురాష్ట్రాలకు చెందిన భక్తులు రామయ్యను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో ఆలయానికి వస్తున్నారని ఆ సమయంలో ఆలయం వద్ద బస చేసేందుకు మౌలిక సౌకర్యాలు తక్కువగా ఉన్నాయంటూ ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది .అనంతరం టిటిడి జేఈవో స్పందించి ఈ సమస్యలన్నీ తమకు తెలుసునని సత్వరమే పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. కార్యక్రమంలో ఉన్నత స్థాయి, ఆలయ టిటిడి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రాణం లేని బొకే వద్దు... ప్రాణమున్న మొక్కే ముద్దు : ఆర్‌డిఓ

పులివెందుల మేజర్‌న్యూస్ : "గ్రీట్ విత్ గ్రీన్" తో శుభాకాంక్షలు తెలుపుదాం.. ప్రాణం లేని బొకే వద్దు... ప్రాణం ఉన్న మొక్కే ముద్దు. అని పులివెందుల ఆర్.డి.ఓ. జి.చి న్నయ్య పేర్కొన్నారు.నూతన సంవత్సరానికి సంబంధించి బొకేలు, గ్రీటింగ్‌లు ఇచ్చి శుభా కాంక్షలు తెలియజేయడం నిమిత్త మాత్రమే నని దానివల్ల అనవసరపు ఖర్చు, ప్రకృతి హితం కాదని, అదే పచ్చని మొక్కలు ఇవ్వడం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆర్.డి.ఓ. జి.చిన్నయ్యలి పేర్కొన్నారు. జె.వి. వి. ఆధ్వర్యంలో పి.సనావుల్లా, జాతీయ సమా చార కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక.. రూపొం దిన పచ్చదనంతో పలకరింపు గ్రీట్ విత్ గ్రీన్ అనే పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని కొనియాడారు. బొకేలు, గ్రీటింగ్లు రెండు రోజుల్లో పాడైపోతాయని, స్వీట్ల వలన ఆరోగ్యం చెడిపోతుందన్నారు. అదే పచ్చటి మొక్కలైతే మనిషికి ఆరోగ్యాన్ని కలిగించే ఆక్సిజన్ సరఫరా చేస్తుందన్నారు.పులివెందుల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. పచ్చదనంతో పలకరించే సంస్కృతిని పాటించాలని... ప్రచారం చేయాలని.. ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జల్లా శ్రీనివాస్, డి.ఎల్.డి.ఒ., జె.వి.వి.నాయకులు యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, నరసింహులు, హేమలత, తదితరులు పాల్గొన్నారు.




# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ముక్కా వరలక్ష్మి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: 18 సంవత్సరాలుగా నుకారపు సూర్య ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో అత్యంత ప్రజదరణ పొంది నేటి దినపత్రిక సూర్య దినపత్రిక క్యాలెడర్‌ని ఉమ్మడి కడప జిల్లా ఇన్చార్జ్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూర్ సూర్యపాత్రికేయుల బృందం అంతా కలిసి కడప అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బైసాని కిరణ్‌కుమార్ రూరల్ రిపోర్టర్ నార్ల వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లె రిపోర్టర్ గొంజిపల్లి హరినాథ్ పాల్గొన్నారు.

# ఎంపీడీవోపై దాడిని ఖండించిన టిడిపి శ్రేణులు



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా గాలివీడు ఎండిఓ జవహర్ బాబు పై దాడి చేయడం ప్రజాస్వామ్యకం అని మండల చెరువుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొటాల శివకుమార్, ఆదిరెడ్డిలు తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై వారు స్థానిక ఎండిఓ ఉపేందర్ రెడ్డికి సంఘీభావం తెలిపి అధికారులపై దాడికి పాల్పడిన వైకాపా నాయకులపై తీవ్ర మైన కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో కోసువారిపల్లి బీసీ నాయకుడు శివరాం, ఎస్టి నాయకుడు వెంకటరమణ, రామచంద్ర, టిడిపి నాయకులు ఉన్నారు.

# వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు చర్యలు

**వ్యవసాయ అధికారి నాగలక్ష్మి**




పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలంలోని చిన్న రంగాపురం గ్రామంలో ఆహారం, పోషకాల భద్రత మరియు పంట నూనెలు నూనె గింజలు జాతీయ యంత్రం 2024 25 వేరుశనగ పంటలో రెండు ఎకరాల్లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల మండలం జి నాగలక్ష్మి రైతులతో పాటు వేరుశనగ పంట లో రసం పీల్చే పురుగులను గమనించడం జరిగినది. రసం పీల్చే పురుగులు నివారణకు పసుపుపచ్చ పల్లాలు ఎకరానికి 25 చొప్పున పెట్టుకోవాలని దీనివలన రసం పిలిచే పురుగుల ఉధృతుని తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగినది.అలాగే పసుపు పచ్చ పల్లాలను 25/ఎకరాకు పెట్టించడం జరిగినది.వేరు కుళ్ళు నివారణకు విత్తనం నాటుకుంటున్నప్పుడే విత్తన శుద్ధి మంకో జెడ్ మూడు గ్రాములు లేదా టెబు కొనసాల్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ మరియు ఐ సి ఆర్ పి మునిలక్ష్మి మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# 2025 సంవత్సరపు నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) 2025-26 నూతన విద్యా సంవత్సరపు క్యాలెండర్, డైరీ మరియు స్టిక్కర్స్‌ను మండల విద్యాశాఖ అధికారి ఎస్.మస్తాను వల్లి ఆవిష్కరించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరంగా రాజులేని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)అని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఈరి బాల జోజి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు, హక్కులు, నూతన పిఆర్సి అమలుపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.బాల ఓబయ్య, ప్రధాన కార్యదర్శి సుమనయ్య, ట్రెజరర్ సురేష్ రవి కుమార్, గౌరవ సభ్యులు కెవి సుబ్బారెడ్డి, కౌన్సిలర్ ఎస్ గురయ్యా, వెంకటసుబ్బయ్య, బి. ప్రభాకర్, మహబూబ్ హుస్సేన్, రమేష్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో గొడవలు చేస్తే చర్యలు

### యస్.ఐ. వెంకటేశ్వర్లు



నందలూరు మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకల్లో గొడవలు చేస్తే చర్యలు తప్పవని యస్.ఐ. వెంకటేశ్వర్లు మండల ప్రజలను హెచ్చ రించారు. యువత నూతన సంవత్సర వేడుకల్లో అధిక శబ్దాలు వచ్చే మోటార్ సైకిల్ మరియు ఇతర వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపైన కేసులు నమోదు చేస్తామని, డి జె లకు, డ్యాన్స్ ప్రోగ్రాములకు అనుమతులు లేవని, ప్రజలు బహిరంగ ప్రదేశాలలో గుంపులుగా లేకుండా శాంతియుత వాతావరణములో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మండల ప్రజలను ఆకాంక్షిం చారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కలాం విజన్ లో బహుమతులను పొందిన మల్లూరు హైస్కూల్ విద్యార్థులు



చిన్నమండెం మేజర్ న్యూస్ ఈనెల 27 28 తేదీల్లో రాయచూర్ టౌన్ శ్రీ సందీప్ హై స్కూల్ నందు కలాం విజన్ సైంటిస్ట్ ప్రాజెక్టు 2024 ను ఘనంగా నిర్వహించారు మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు దినేష్ భరత్లు ప్రదర్శించిన ఫైర్ ఎక్స్టెన్షన్ అను ప్రాజెక్టులకు మూడో బహుమతి తొమ్మిదవ తరగతి అమృత ఎనిమిదో తరగతి హిమజాలు ప్రదర్శించిన ఓం మేడ్ ఆదాని అను ప్రాజెక్టుకు ఆరో బహుమతి సాధించినట్లు జాతీయ ఉత్తమ న్యాయ శ్రీ శ్రీ ఆంజనేయులు ప్రకటించారు వీరి కి ముఖ్య అతిథిగా సమ్మె పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నరసింహ మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ముఖ్య అతిథి శివగంగ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు బహుమతి సాధించిన విద్యార్థులను టీచర్ టీవీ రమణయ్యను ప్రధానోపాధ్యాయులు బిరెడ్డన్నలను అభినందించారు

# వెంకన్న ఆలయంలో శ్రవణా నక్షత్ర ప్రత్యేక పూజలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థానం నందు 2025 రెండవ తారీకు గురువారం శ్రవణ నక్షత్రానికి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానంలో 2-1-2025 గురువారం ఏడుకొండల స్వామి శ్రీ వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రము శ్రవణ నక్షత్రము (ప్రతి నెల ప్రతి మాసము శ్రవణ నక్షత్రము వచ్చును కాని ఈ మాసం లో వచ్చు శ్రవణ నక్షత్రము నిజ మాసం)కావున శ్రీవారి భక్తులకు ప్రతి ఒక్కరి కి తెలియచేయుము ఏమనగా2-1-2025 గురువారం ఉదయం 5 గంటలకు శ్రీవారి కి ఐక్య అర్చన చేసెదరు కావున భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని శ్రీవారి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వలెనని తెలియజేస్తూ, భక్తులకు ముఖ్యంగా తెలియజేయడమేమనగా ప్రతి ఒక్కరి కి స్వామి వారి చిన్న ప్రతిమ విగ్రహం ఇచ్చి పూజ చేయించెదరు దంపతులు కు మాత్రమే పూజలో పాల్గొనవలెను ఎటువంటి కట్టడి రశీదు లేదు తులసి .పూలు మాత్రమే తీసుకురావాలని తెలియజేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు మీ పేరు ఆలయం వద్దకు వచ్చి నమోదు చేసుకోవాలని, పులివెందుల శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానం ఆలయ తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

# అహోబిలంలో ఏపీటీఎఫ్ 257 క్యాలెండర్ ఆవిష్కరణ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: ఏపీటీఎఫ్ 257 పోరుమామిళ్ల రీజియన్ ఉపాధ్యాయులు 2025 నూతన సంవత్సరపు క్యాలెండర్ ను అహోబిలం నందు ఆవిష్కరణ చేయడము జరిగింది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పి ఆర్ సి30 శాతం ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు, డి ఎ, అరియర్స్ తదితర అంశాలపై ప్రభుత్వం త్వరగా చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే స్టేట్ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయుల బకాయిలు, జిపిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ సి బకాయిలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ప్రసాద్, సత్తార్, బాలజోజి, భూపాల్ రెడ్డి, శ్రీనుఓబుళరెడ్డి, జగన్, లక్ష్మీనారాయణరెడ్డి, తిరుమలరెడ్డి, సుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, ప్రభాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిన విద్యాశాఖ అధికారి పై చర్యలు చేపట్టాలి

### సిపిఐ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్




జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రధానంగా కాపాడాల్సిన బాధ్యతగా నడవాల్సిన విద్యాశాఖ అధికారి రాజ్యాంగ ఇచ్చిన హక్కులను విస్మరించడం సరైన పద్ధతి కాదని వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఉన్నత స్థాయి అధికారులు కోరారు.స్థానిక ఆర్డీవో కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించినటువంటి సమాచార హక్కు చట్టాన్ని స్థానిక విద్యాశాఖ అధికారి తుంగలో తొక్కి పెట్టినటువంటి సమాచారాన్ని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని వారన్నారు.ఆయన కార్యాలయానికి రాకపోవడం వల్ల అక్కడ ఉన్నటువంటి సిబ్బందిదే ఆడింది ఆట పడింది పాటగా వ్యవహరిస్తున్నారని గతంలో అనేక సందర్భాలలో సమాచార చట్టం ప్రకారం అడగగా సరైన సమాచారం ఇచ్చేవారు కాదన్నారు.సమాజంలో గౌరవప్రదమైనటువంటి డిపార్ట్మెంట్ ఉన్నటువంటి వ్యక్తులే రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ఉంటే మరి ఇతర శాఖలో ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని వారన్నారు వెంటనే జమ్మలమడుగు మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు చేపట్టాలని వారు ఉన్నత స్థాయి అధికారులు కోరారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంప్రసాద్,సునీల్, లక్ష్మీనారాయణ,నాగేంద్ర నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

## మాజీ సహాయ కార్యదర్శి ఎ.వినయ్ కుమార్ జెండా ఆవిష్కరణ

జమ్మలమడుగు,మేజర్‌న్యూస్ :ఎస్ ఎఫ్ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణంలోని అన్న క్యాంటీన్ ఎదురుగా ఉన్న ఎస్‌ఫ్ఐ స్థూపం వద్ద జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యానయం - పోరాటం,చదువు పోరాడు-చదువుకై పోరాడు అనే నినాదం తో స్వాత్రంత్రం ,ప్రజాస్వామ్యం,సోషలిజం ఆశయ సాధనకై 1970లో కేరళ రాష్ట్రం లోని తిరువానంతపురంలో నాడు ఆవిర్భావబించిందని నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో వస్తున్నా విద్యార్థి వ్యతిరేకంగా విధానాలకు ఎప్పటికి అప్పుడు త్రిపికొడుతూ అందరికి విద్య అందరికి ఉపాధి లక్ష్యం కోసం, పేద బడుగు బలహీన వర్గ విద్యార్థుల బాగు కోసం అనేక సందర్భలలో పోలీసుల లాఠీల దెబ్బలకి అక్రమ కేసులకి కూడా భయపడకుండా మా దేహం ముక్కలైన ఈ దేశానికీ ముక్కలు కానివం అని అనేక మంది నాయకత్వం, కార్యకర్తలు ప్రాణ త్యాగం చేసిన ఘన చరిత్ర ఎస్ఎఫ్ఐ దే అందుకే విద్యార్థుల మానసులను పొంది దేశంలో అతి పెద్ద విద్యార్థి సంఘంగా, కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో ఎన్ఈపి 2020 తీసుకోని వచ్చి విద్యను పూర్తిగా వ్యాపారం చేసిందని ఎన్ఈపివల్ల పేద, బడుగు, బలహీన వర్గ విద్యార్థులు విద్యకు దూరంగా డబ్బు ఉన్నవాడికే విద్య అనే చందంగా ఉందని, బాలల ఉచిత నిర్భంధ విద్య హక్కు చట్టం ప్రకారం 6సం నుండి 14సం వరకు పిల్లలుకు ఉచిత నిర్భంద విద్య ను అందించాల్సిన ప్రభుత్వమే నేడు కేంద్రియ విద్యాలయం లో నో-డెటెన్షన్ విధానం రద్దు చెయ్యడం కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ముఖ్యంగా దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, గ్రామీణ




ప్రాంతాల వంటి అణగారిన తరగతుల పిల్లలపై ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను పూర్తిగా డబ్బు ఉన్నా వాళ్ళకై అనే విధంగా విదేశీ యూనివర్సిటీ లకు స్వాగతం పలుకుతుంది, రాష్ట్రం లో డిగ్రీ లో మేజర్ మైనర్ విధానం, నాలుగు సం" డిగ్రీ ద్వారా విద్యార్థులకు ఆర్థిక భారం సమయం వృధా తప్పా విద్యార్థులకు ఉపయోగం కన్నా నష్టాలు ఎక్కువ తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లు అందరికి విద్య అందరికి ఉపాధి కోరకు పని చెయ్యాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పట్టణ నాయకులు హరిబాబు ,పవన్ నాగేంద్ర, ఇర్ఫాన్ ,మనోజ్ కొండారెడ్డి ,హేమంత్, ఖాదర్ ఇర్షద్ , విశేష్ , నరేంద్ర,మరియు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బోనంజా సరిగమ పార్టీకి వేళాయరా

కడప, మేజర్‌న్యూస్: అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోద భరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మార్పులు అదిరిపోయే ట్విసట్లతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే జనవరి 1వ తేదీ నుండి బుధవారం 8.30 చామంతి సీరియల్ నూతన సంవత్సరం కానుక అందిస్తుందన్నారు. ఈ వేదికపై ప్రతిభవంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు 2024 సంవత్సరానికి ఘనమైన విడుదల పలుకు అభిమానులను కోలహారంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరు మిస్ కాకుండా చూసేయండన్నారు. ఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోంది. యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారు. మేఘసందేశం సీరియల్ నుంచి నటినటులు అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు. 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలుకుతూ అభిమానుల కోలాహలంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరూ మిస్ కాకుండా చూసేయండి..

# ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఎస్టీయు రూపొందించిన 2025 సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ఉద్యోగ, ఉపాధ్యా యులకు ఎంతో ఉపయోగకరంగా, ఆకర్షణ ీయంగా ఉందని ఫారెస్ట్ రేంజ్ అధికారివై.రఘునాథరెడ్డి,ఎంఇవోలు బాలవెంకటరెడ్డి, నిర్మల, ప్రేమసాగర్,సునీల్ కుమార్,మస్తాన్ వలిలు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు ఎస్టీయు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఎస్టీయు డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం




కోసం ఎస్టీయు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.డైరీ యందలి ప్రభుత్వ ఉత్తర్వులు, వృత్తిపరమైన, సర్వీసు పరమైన పలు అంశాల సమగ్ర సమాచారం ఉపాధ్యాయ లోకానికి ఎంతో అవసరమన్నారు.అదే విధంగా నిబద్ధత, నిజాయితీలతో పనిచేసే నాయకులు ఎస్టీయులో ఉన్నారన్నారు .ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి,యు.సుబ్రమణ్యం లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఎలు,జడ్పీపిఎఫ్,ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ తదితర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు.పన్నెండో పీఆర్సీ గడువు దాటినందున కమిటీని నియమించి 30శాతం మధ్యంతరభృతి ప్రకటించాలన్నారు. లేకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వడిగ్రీకాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు,ప్రముఖ వవైద్యులు రమణారెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి, రాష్ట్రకౌన్సిలర్ ఓ.చంద్రహాసరెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు,పుల్లారెడ్డి, గురయ్య, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, జి.శ్రీనివాసులు,సీనియర్ నాయకులు బాలరాజు,వాకా చంద్రశేఖర్, బి.సుబ్బారెడ్డి,, మండలశాఖల బాధ్యులు వెంకటరెడ్డి,రవీంద్రబాబు, పుల్లయ్య, ప్రసాద్, మరియు నాలుగు మండలాల కార్యవర్గసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బలిజ కాపు అన్నదాన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## ముఖ్య అతిథులుగా డాక్టర్ బద్వేల్ సుబ్బరాయుడు మాజీ కౌన్సిలర్ సింగంశెట్టి గమ్మటమయ్య



బ్రహ్మంగారిమఠం,మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని స్థానిక బలిజ కాపు తెలగ అన్నదాన సంఘం సమావేశ భవనం నందు సోమవారం నాడు సత్రం అధ్యక్షులు గోశెట్టి పిల్ల నారాయణ గారి శ్రీరాములు అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బద్వేల్ సుబ్బరాయుడు ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ సింగంశెట్టి గుమ్మటమయ్య హాజరుకాగా వారి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేయించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన బలిజ కుల పూర్వీకులు ఒక మహా సంకల్పంతో ఆధ్యాత్మిక ప్రదేశమైన బ్రహ్మంగారిమఠంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే మన బలిజ కులం వారికి అన్నదాన సత్రం ఉండాలని ఉద్దేశంతో 1982 ప్రాంతంలో మన సంఘ సత్రాన్ని స్థాపించి అనేకమంది కుల పెద్దల సహాయ సహకారంతో దినదినాభివృద్ధి చెందుతూ నేడు వేలాదిమంది బలిజ కులస్తులకు ఆశ్రయం కల్పించిందని వారు అన్నారు సింగంసెట్టి గుమటమయ్య మాట్లాడుతూ సమాజంలో బలిజ కులస్తులందరినీ కలుపుకొని ముందుకు వెళ్లి సత్రం మరింత అభివృద్ధి చెందుటకు కృషి చేయాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బలిజ సంఘం నాయకులు కోనేటి సుబ్బరాయుడు(మల్లెపువ్వు),ఆకుల కొండయ్య,కార్యదర్శి రచయిత బొల్లు రామ్మోహన్, అమ్మిశెట్టి వెంకట సుబ్బయ్య(సూర్య విలేకరి) గణితంగురయ్య , పసుపులేటి ప్రసాద్, హరి నరసింహారావు, బలిజ కులం సభ్యులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## సిఐ నరసింహులు



పులివెందుల క్రైమ్. మేజర్‌న్యూస్ : రాబోవు నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు గురించి ప్రజలకు పోలీసు శాఖ తరఫున ఆంక్షలు. ప్రస్తుతము సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. న్యూ ఇయర్ వేడు కలు సం తోషంతో జరుపుకోవాలని పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. నర సింహులు తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అనగా 31.12.2024వ తేది రాత్రి 9.00 గంటల నుంచి పులివెందుల పట్టణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలియజేస్తూ బహిరంగ ప్రదేశాల మద్యం సేవించడం, మద్యం తాగి మరియు సైలెన్సర్ తీసివేసి శబ్దాలు చేసుకొంటూ బైక్స్ నడిపితే కఠిన చర్యలు తప్పవు. రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహానాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించబడును. కావున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని మరియు మద్యం త్రాగి వాహనాలను నడపరాదని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలపడమైనది. అతివేగంగా, అజాగ్రత్తగా యితరులకు హాని కలిపించు విధ ముగా వాహనాలు నడిపిన యెడల వారిపై తగు చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయబడును. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మైనర్ పిల్లలకు వాహ నాలు ఇవ్వరాదని, నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును. బహిరంగంగా ఈవెంట్స్ డీజేలకు అనుమతి లేదు. ఇండోర్ లో న్యూ ఇయర్ ఈవెంట్స జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గంటల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). మేగజైన్స్, హెూర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదు.వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు. రోడ్లపై గుంపులుగా తిరగడము, కేకలు వేయడము, యితరులకు యిబ్బంది కలిగించే విధముగా న్యూసెన్స్ చేయడము నిషిద్దము. ముఖ్యమైన కూడలిల వద్ద మరియు రోడ్లపై కేక్ కటింగ్ చేయడము, బాణాసంచాను పేల్చుడం నిషిద్దము. ఎవరైనా ఆడవారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యెడల, వారిపై నాన్ బైలబుల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.